పండుటాకులకు పింఛన్ కష్టాలు

గ్రామ/వార్డు వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకుండా నిలువరించడానికి తెలుగుదేశం పార్టీ అండ్ కో చేసిన నిర్వాకంతో పింఛనుదారులు అవస్థలకు గురవుతున్నారు. ఇంటికే అందాల్సిన పింఛనును సచివాలయానికి వెళ్లి తీసుకోవాల్సి వస్తుండటంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుటెండల్లో కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి రావడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నివాసముంటున్న వారు ఇక్కట్లకు గురవుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మందస: టంగరాపుట్టి నుంచి కొండలోగాం నడిచి వెళ్తున్న దివ్యాంగుడు సవర కొత్తి



కంచిలి-2 సచివాలయం ముందు పడిగాపులు కాస్తున్న పింఛనుదారులు



వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడు సచివాలయానికి ద్విచక్రవాహనంపై అవ్వను తీసుకువెళ్తున్న కుటుంబ సభ్యులు



మందస: పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, (ఇన్‌సెట్లో), టెక్కలి సచివాలయం-5 వద్దకు రిక్షాపై వచ్చిన వృద్ధుడు



సంతబొమ్మాళి: పింఛన్ కోసం ఎదురుచూపులు



ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి సచివాలయంలో పింఛన్ కోసం వేచి చూస్తున్న లబ్ధిదారులు



సోంపేట: పలాసపురంలో సచివాలయం వద్ద..



టెక్కలి: గ్రామసచివాలయం 2 వద్ద పింఛన్ కోసం అవస్థలు పడుతున్న లబ్ధిదారులు



టెక్కలి: గ్రామసచివాలయం 3 వద్ద మనవడి సాయంతో వచ్చిన వృద్ధురాలు

ఇబ్బందులు పడుతున్నాం..



చక్కగా ఇంటి దగ్గరకు వచ్చి ప్రతి నెలా పింఛన్లు అందించే వారు. కొంతమంది నిర్వాకం వల్ల ఈ రోజు ఎండలో ఇలా సచివాలయాలకు రావాల్సి వచ్చింది. ఇబ్బందులు పడుతూ నడవలేని స్థితిలో ఇలా సచివాలయం వద్దకు వచ్చి కాపలా కాస్తున్నాం. చాలా కష్టంగా ఉంది.

– రంగోయి ధనం, వృద్ధాప్య పింఛనుదారు, బలియాపుట్టుగ కాలనీ, కంచిలి

కిలో మీటరు నడిచాం..



ఇన్నాళ్లు వలంటీర్ వచ్చి మా ఇంటి తలుపుకొట్టి వేకువజామునే పింఛన్ ఇచ్చేది. ఇప్పుడు ఎండలో కిలోమీటరు మేర నడిచి సచివాలయానికి వచ్చాను. తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇది న్యాయం కాదు. చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది.

– లండ మహాలక్ష్మి, దిబ్బవానిపేట, వజ్రపుకొత్తూరు మండలం

క్లుప్తంగా

దివ్యాంగుల పునరావాస కేంద్రానికి సాయం



సాయం అందిస్తున్న ఏపీఎం, వీఓఏలు

కంచిలి: మండపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమం ఆవరణలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్మాణానికి సోంపేట వైఎస్సార్ కేపీ ఏపీఎం దంపతులు కొత్తకోట రాధాకృష్ణమూర్తి- రవణమ్మ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని రూ.25 విరాళాన్ని గురువారం అందజేశారు. అదేవిధంగా మహిళా సమాఖ్య సోంపేట క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న వీఓఏలు మరో రూ.25వేలను అందజేశారు. సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుళ్ల రమేష్ వీరందరికీ సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

పాతటెక్కలిలో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సచివాలయ సిబ్బంది

వజ్రపుకొత్తూరు: మండలంలోని పాతటెక్కలిలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో పూండి, పలాస, టెక్కలికి అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నందున వేసవి సీజన్‌లో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సచివాలయ కార్యదర్శి సీహెచ్ మధు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది డిల్లేశ్వరరావు, రజిని, ప్రవీణ, శ్రీనివాసరావు, గౌరి, దమయంతి, హరీష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సైన్‌బోర్డులు



సైన్‌బోర్డులతో ఉపాధ్యాయులు

మందస: మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సుందర్‌సాల్మన్ ఉపాధ్యాయులకు సైన్‌బోర్డులను గురువారం అందజేశారు. స్టాఫ్ అందరికీ పేర్లు, హోదా కలిగిన బోర్డులను అందించడంతో హెచ్‌ఎంను అభినందించారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు

కాశీబుగ్గ: హైదరాబాద్ దివీ లేబొరేటరీస్ లిమిటెడ్ గురువారం కాశీబుగ్గ శ్రీవిద్యా వాహిని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. బీఎస్సీ కెమిస్ట్రీ, బీఫార్మసీ, బీటెక్ కెమికల్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఫార్మసీ అర్హత కలిగిన 150 మంది అభ్యర్థులు హాజరయ్యారు. దివీస్ ప్రతినిధులు పూర్ణప్రసాద్, రాజేష్‌లు ధ్రువపత్రాలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే సమాచారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పైల తిరుమతిరావు, ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, ఏఓ యమున, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం



మానవహారంగా ఏర్పడిన మహిళలు

సోంపేట: ఓటే వజ్రాయుధమని, ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ ఓటు వేయాలని మండల మహిళా సమాఖ్య అధికారులు కోరారు. గురువారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉప్పలాం, గొల్లవూరు సచివాలయాల పరిధిలో స్వీప్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఏపీఎం రమణమ్మ, సీసీ తేజేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ



అవగాహన కల్పిస్తున్న సీసీ లక్ష్మీ

ఇచ్ఛాపురం రూరల్: ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఓటు మాత్రమేనని సీసీ డి.లక్ష్మీ అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో గురువారం కేసుపురం పంచాయతీలో ఓటు హక్కుపై మహిళలకు సెర్ప్ సిబ్బంది అవగాహన కల్పించారు. 18 ఏళ్లు దాటిన యువతీ, యువకులు ఈ నెల 15కల్లా ఓటుకు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

యజ్ఞ యాగాదులతో శాంతి



యజ్ఞ కుండలిని దర్శించుకుంటున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లో ఆధ్యాత్మికతత్వాన్ని పెంచేందుకు యజ్ఞ, యాగాదులు అవసరమని మాజీ ఎమ్మెల్యే పిరియా విజయ అన్నారు. కేదారిపురంలో జరుగుతున్న భజగోవింద అఖండ నామసంకీర్తన యజ్ఞాన్ని గురువారం దర్శించుకున్నారు. అనంతరం రామచండీదేవి ఆలయం ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ యు.నారాయణమ్మ, చాట్ల తులసీదాసురెడ్డి, సర్పంచ్‌లు నీలాపు సారథిరెడ్డి, పాతిర్ల రాజశేఖరరెడ్డి, పిట్ట మామయ్య, కారంగి త్రినాథ్, గుజ్జు ఢిల్లీరావు, ఎంపీటీసీలు నీలాపు జగదీష్, ఆశి పురుషోత్తమ్, లోపింటి దీనబంధురెడ్డి, బతకల మోహన్‌దాస్, రాపంత్ని చిట్టిబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పురుషోత్తంను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: బారువ మేజర్ పంచాయతీకి చెందిన పలువురు కార్యకర్తలు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన సిర్ల పురుషోత్తం తదితరులకు విజయ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన బాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, సర్పంచ్‌లు తడక జోగారావు, యర్ర రజని, ఎంపీటీసీలు తామాడ పద్మావతి, మద్ది సునీత పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కేంద్రాన్ని పరిశీలిస్తున్న నూరుల్ ఖమర్

టెక్కలి: మండలంలోని నరసింగపల్లి, ముఖలింగాపురం గ్రామాల్లో పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గురువారం పరిశీలించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. పోలింగ్ నాడు ఓటర్లు ఇబ్బందులకు గురికాకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

నందిగాం: మండలంలోని 7, 8 సెక్టార్ల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను టెక్కలి సబ్ కలెక్టర్ నూరూల్ ఖమార్ గురువారం పరిశీలించారు. పెద్దతామరాపల్లి, చిన్న తామరాపల్లి, నౌగాం, కర్లపూడి, చిన్నారి గోకర్లపల్లి, కోమటూరు, పోతూలూరు, భర్తుపురం, రాంపురం కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్ తదితర సదుపాయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీపీఎల్‌ఓ ఐ.వెంకటరమణ, తహసీల్దారు వి.పద్మావతి, ఎంపీడీఓ శివప్రసాద్, ఆర్ఐ కిరణ్, సర్వేయర్ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గుండమ్మ పేరంటాలు మండప ప్రతిష్ట



ఆలయ ప్రతిష్ట ఉత్సవాల్లో భక్తులు

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ జంక్షన్‌లో గుండమ్మ పేరంటాలు అమ్మవారి సన్నిధిలో నూతనంగా నిర్మించిన మండపం, సింహద్వార ప్రతిష్ట కార్యక్రమం గురువారం వైభవంగా నిర్వహించారు. కవిటికి చెందిన దివంగత బెందాళం తంబు కృష్ణమూర్తి మాస్టారు కుటుంబ సభ్యులు సుమారు రూ.30లక్షల విలువైన స్థలం, నిర్మాణ నిధులు వెచ్చించి పనులు చేపట్టడం అభినందనీయమని కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ నేత పినింటి జయరావు అన్నారు. కవిటి పరిసర గ్రామాలకు చెందిన 5000 మంది భక్తులకు ప్రగడపుట్టుగకు చెందిన తెలగ సంక్షేమ సంఘం, ఆలయ అనువంశిక అభివృద్ధి కమిటీ, ప్రగడపుట్టుగ, రామయ్యపుట్టుగ, గొండ్యాలపుట్టుగ గ్రామప్రజల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

గ్రామ వలంటీర్ల రాజీనామా



కోటబొమ్మాళి సచివాలయం వద్ద రాజీనామా పత్రాలతో వలంటీర్లు



కంచిలి: రాజీనామాలు చేసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వలంటీర్లు

కోటబొమ్మాళి : కోటబొమ్మాళి 1, 2 సచివాలయాల పరిధిలోని 36 మంది గ్రామ వలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. గురువారం ఉదయం కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డు వీధిలో చంద్రబాబు, టీడీపీ నాయకులకు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం సచివాలాయాలకు చేరుకుని రాజీనామా పత్రాలను ఈఓ చింతాడ సన్యాసికి అందజేశారు.

కంచిలి: మండలంలో వివిధ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లు రాజీనామాలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి చేస్తున్న ఆరోపణలకు నిరసనగా ఈ చర్యను తీసుకున్నట్లు వారు వెల్లడించారు. మండలంలో 354 మంది వలంటీర్లకుగాను వివిధ గ్రామ సచివాలయాలకు చెందిన 165 మంది వరకు వలంటీర్లు గురువారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ వి.నీరజకు అందజేశారు.

సంక్షేమాభివృద్ధిని కొనసాగిద్దాం

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గడపకూ సంక్షేమాన్ని కొనసాగించేలా పాలన సాగించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేద్దామంటూ వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పిలుపునిచ్చారు. గురువారం ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. జగనన్న గెలిపిద్దాం...సంక్షేమాన్ని కొనసాగిద్దామని అంటూ ఓటర్లకు విన్నవించారు.

–సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: ఎన్టీఆర్ కాలనీలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్



సోంపేట: బారువ మేజర్ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎంపీపీ దాస్, జెడ్పీటీసీ యశోద



సంతబొమ్మాళి: ఆరికవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి తదితరులు



వజ్రపుకొత్తూరు: గోవిందపురంలో ఇంటింటా ప్రచారం చేపడుతున్న పాలిన శ్రీనివాసరావు, నేతలు



మందస: ఉద్దానంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మందస: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కాశీబుగ్గ: 17వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ సింహాచలం, కో-ఆప్షన్ సభ్యులు గౌరీ త్యాడీ



ఇచ్ఛాపురం రూరల్: మశాఖపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వజ్రపుకొత్తూరు రూరల్: గుళ్లలపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ఉదయకుమార్, నాయకులు



పలాస: గోపాలపురంలో ఇంటింటా వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం



ఇచ్ఛాపురం: 15వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న పిరియా సాయిరాజ్

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం పట్టణంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో గురువారం మండలం పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలోతేడాలను ప్రజలు గమనించేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ రాంపత్ని చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖర్, జేసీఎం అధ్యక్షుడు ఆశి పురుషోత్తం, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, పార్టీ నేతలు కారింగి మోహన్‌రావు, సల్లా దేవరాజ్, చాట్ల తులసీదాస్, పిట్ట మామయ్య, గుజ్జు ఢిల్లీరావు, లక్ష్మినారాయణ, ఎస్.చంద్రయ్య, డి.నూకయ్య, కాళ్ల మనోజ్, దేవ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మందస: మఖరజోల గ్రామానికి చెందిన గుంట నర్సింహమూర్తి(45) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి గురువారం మృతిచెందాడు. నర్సింహమూర్తికి రంగోయి గేటు వద్ద కారు ఢీకొట్టింది. పలాస సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించడంతో మృతదేహాన్ని మఖరజోల తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. నర్సింహమూర్తికి భార్య దీపావళి, కుమారుడు చంద్రశేఖర్ ఉన్నారు. మఖరజోల సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు బమ్మిడి ధర్మారావు తదితరు లు మృతుని కుటుంబానికి సంతాపం తెలిపారు.



నర్సింహమూర్తి(ఫైల్)